**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా పాత ప్రకటన** **తేది.11.07.2018.**

# నగదు బ్యాగ్ స్నాచింగ్‌కు పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్

***వారి వద్ద నుండి రూ.80 వేల విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.10.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి ఇమ్‌దాద్‌ఘర్ బిల్డింగ్ వద్ద మోటారు బైక్‌పై ఆగి, అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ది.06.07.2018న రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇమ్‌దాద్‌ఘర్ బిల్డింగ్ వద్ద రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తి వద్ద నుండి నగదు మరియు రోల్డ్‌గోల్డ్ వస్తువులు కలిగిన బ్యాగ్‌ను లాక్కుని మోటారు బైక్‌పై పారిపోయినట్లు వెల్లడి కావడంతో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.70 వేల నగదు మరియు రూ.10 వేల విలువైన రోల్ట్‌గోల్డ్ ఆభరణాలు మొత్తం కలిపి సుమారు రూ.80 వేల చోరీ సొత్తును మరియు నేరానికి ఉపయోగించిన మోటారు బైక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ విద్యాధరపురానికి చెందిన 19 సం॥ల యువకుడు, నరసరావుపేటకు చెందిన 20 సం॥ల వయసు కలిగిన ముగ్గురు వ్యక్తులు స్నేహితులు. విద్యాధరపురానికి చెందిన వ్యక్తికి నరసరావుపేటలో బంధువులు ఉండటం వలన తరచూ అక్కడకు రాకపోకలు సాగించే సమయంలో నరసరావుపేటకు చెందిన ముగ్గురు నిందితులతో స్నేహం ఏర్పడింది. విద్యాధరపురానికి చెందిన నిందితుడు గతంలో ఇమ్‌దాద్‌ఘర్ బిల్డింగ్‌లో రోల్డ్‌గోల్డ్ షాపులో కొంత కాలం పని చేసి మానేశాడు. చెడు అలవాట్లు ఉన్న నిందితుడు ఏదైనా నేరం చేసి సులబంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని నరసరావుపేటలో ఉన్న తన ముగ్గురు స్నేహితులకు ఫోన్ చేసి విజయవాడకు రప్పించాడు. ఈ నేపథ్యంలో తాను గతంలో తాను పని చేసిన రోల్డ్‌గోల్డ్ షాపు యజమాని టార్గెట్‌గా ఎంచుకున్నాడు. వస్తువులు విక్రయించిన డబ్బుతో రాత్రికి ఇంటికి వెళతాడని తెలిసిన నిందితుడు అతని వద్ద నగదు బ్యాగ్‌ను దొంగిలించాలని పథకం పన్నాడు. పథకం అమల్లో భాగంగా ది.06.07.2018న రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఇమ్‌దాద్‌ఘర్ బిల్డింగ్ వద్ద తన ముగ్గురు మిత్రులతో కాపు కాశాడు. నలుగురిలో ఒక వ్యక్తి చుట్టు ప్రక్కల జన సంచారాన్ని గమనించేందుకు కొంత దూరంలో కాపలాగా ఉన్నాడు. మిగిలిన ముగ్గురు నిందితులు వ్యాపారం ముగించుకుని బయటకు వచ్చిన రోల్ట్‌గోల్డ్ షాపు యజమానిని గమనించి మోటారు బైక్‌పై వచ్చి, అతని వద్ద నుండి బ్యాగ్‌ను లాక్కుని పారిపోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.10.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు రోల్డ్ గోల్డ్ నగదు విక్రయించేందుకు వచ్చిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.70 వేల నగదు మరియు రూ.10 వేల విలువైన రోల్ట్‌గోల్డ్ ఆభరణాలు మొత్తం కలిపి సుమారు రూ.80 వేల చోరీ సొత్తును మరియు నేరానికి ఉపయోగించిన మోటారు బైక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--